విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 08, ఏప్రిల్ 2025

వేసవి ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, జిల్లా ఇన్చార్జి వైద్య విధాన పరిషత్ కో-ఆర్డినేటర్ డాక్టర్ లలిత, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యార్థం మెరుగైన రోడ్లు

విశాలాంధ్ర - బనగానపల్లె : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సౌకర్యార్థం మెరుగైన రోడ్ల నిర్మాణము చేపడుతున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు. రూ.12.50 కోట్లతో నిర్మించ తలపెట్టిన ప్యాపిలి, యాగంటి, బనగానపల్లి వరకు రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. సోమవారం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఆర్ అండ్ బి శాఖ నిర్వీర్యం అయిపోవడమే గాక, పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లాయన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్రంలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, మండల స్థాయి నుండి నియోజవర్గం వరకు రహదారుల కనెక్టివిటీ పెంచేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని మంత్రి తెలిపారు. సింగిల్ లైన్ రోడ్డుగా ఉన్న ప్యాపిలి, యాగంటి, బనగానపల్లె రోడ్డును నాలుగు వరుసల రహదారిగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయమని అధికారులకు ఇప్పటికే ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ప్రమాదకర మలుపులు ఉన్నచోట రూ.4-5 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఒకవైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం సమపాలన ప్రజలకు అందిస్తూ, నేడు భారతదేశంలో వృద్ధిరేటు పెరుగుదలలో ఆంధ్రప్రదేశ్ 2వ స్థానంలో ఉండటం గర్వంగా ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ రూ.1000 పెంచి రూ.4000వేలు ఇస్తున్నామని, మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, వంగల పరమేశ్వర్ రెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భూషణ, కృష్ణ నాయక్ సర్పంచ్ బెడుదల మహేశ్వర్ రెడ్డి, బండి మౌలీశ్వర్ రెడ్డి, శంకేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, బిజెపి నాయకులు యాదగిరి, హరి, ఆర్ అండ్ బి శాఖ ఎస్ ఈ, డిఈ సునీల్ కుమార్ రెడ్డి, ఏఈ హుస్సేన్, పీఏ మురళీమోహన్ రెడ్డి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

గాలి పైపులతో గుంజేస్తున్నారు

- అడుగంటుతున్న గన్లేరు నీటిమట్టం
- రాళ్లు బయట పడుతున్న వైనం
- తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడాల్సిందేనా..

విశాలాంధ్ర- రుద్రవరం : మండల కేంద్రానికి సమీపంలో వెలసిన గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి ప్రాంతంలో ఉన్న తెలుగుగంగ ప్రధాన కాలువ 22వ బ్లాకు వద్ద కొందరు గన్లేరు రిజర్వాయర్ నుంచి గాలి పైపులను ఏర్పాటు చేసి నీరంతా కిందకు గుంజేస్తున్నారు. దీంతో గన్లేరు రిజర్వా యర్లో నీటి సామర్థ్యం రోజు రోజుకు తగ్గుముఖం పట్టి రిజ ర్వాయర్‌లోని రాళ్లు, రప్పలు బయట పడుతున్నాయి. రిజ ర్వాయర్‌కు 14ఇంచి 15గాలి పైపులను ఏర్పాటుచేసి అక్కడి నుంచి రిజర్వాయర్‌లోని నీటిని కిందికి గుంజేయ దంతో రాబోయే కొద్దిరోజులకే రిజర్వాయర్లోని నీరంతా తగ్గుముఖం పట్టడం ఖాయమని దీంతో రాబోవు రోజుల్లో తాగేందుకు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకొని ప్రజలు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: గాలివాన బీభత్సానికి ఆత్మకూరు మండలంలోని కురుకుంద గ్రామ సమీపంలో మామిడి తోటలో మామిడికాయలు నేలకొరిగి పడడంతో మామిడి తోట రైతు మిట్ట కందల మహబూబ్ తుల్లా ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. కోతకు వచ్చిన సమయంలో మామిడి చెట్లు, కాయలు నేలకొరిగి రాలడంతో రూ.3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి తోటల రైతులను ప్రభుత్వం అండగా నిలవాలని వారికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

ఉపాధి పనులు కల్పించాలి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టణంలో గత వారం రోజులుగా ఉపాధి కూలీలకు పనులు కల్పించకుండా కూలీలను ఇబ్బందులు పెడుతున్నారని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో వరప్రసాద్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా కూలీలకు పనులు కల్పించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. పనులు లేక గతంలో చేసిన పనులకు బిల్లులు పడక కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. వారికి కనీసం పనులను కల్పిస్తే బాగుంటుంది అని స్థానిక ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వెంటనే పనులు కల్పించకపోతే ఉపాధి కూలీలతో ఆందోళన చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాములమ్మ, బాలస్వామి, రఘు, సుబ్రమణ్యం, దేవిలు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరం గాను ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ శ్రీనివాసులు సోమవారం తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, ఎం బైపీసీ గ్రూపులు కలవని, తెలుగు ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రూపులో 88సీట్లు కలవన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరదలచిన విద్యార్థులు పదవ తరగతి హాల్ టికెట్ జిరాక్స్ కాపీ, తల్లిదండ్రుల ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకువచ్చి కళాశాల కార్యాలయం నందు సంప్రదించాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రాతిదూలం పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని కొలుములపేట గ్రామంలో శ్రీరామనవమి పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి న్యూ కేటగిరి విభాగం వృషభరాజముల బండలాగుడు పోటీలు హెూరాహెూరిగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఏఎస్ఐ అబ్దుల్ నబి సోమవారం ప్రారంభించారు. ఈ పోటీలలో వివిధ ప్రాంతాలకు చెందిన 9 జతల వృషబాలు పోటీలలో పాల్గొన్నాయి. ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ.30 వేలు,నాల్గవ బహుమతి రూ.20 వేలు, ఐదవ బహుమతి రూ.10 వేలు, ఆరవ బహుమతి రూ.8వేలు, ఏడవ బహుమతి రూ.7వేలు, ఎనిమిదవ బహుమతి రూ.6వేలు అందజేస్తారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కోటపాడు గ్రామానికి చెందిన గైని వైష్ణవి(19) బీటెక్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్టు సీఐ రమేష్ బాబు తెలిపారు. గ్రామానికి చెందిన విక్రమ్ కుమార్తె వైష్ణవి కర్నూలులో బీటెక్ చదువుతు ఇటీవల బిటెక్ పరీక్షలు రాసింది. బీటెక్ పరీక్షల్లో ఫెయిల్ అయితానన్న ఆందోళనతో ఈనెల ఆరో తేదీన కోటపాడులోని తన ఇంటిలో పురుగుల మందు తాగి వైష్ణవి అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. కుటుంబ సభ్యులు గమనించి జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అదే రోజు వైష్ణవి మృతి చెందింది. తండ్రి విక్రమ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్ చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

దుసుకోచ్చిన కారు.. ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర - డోన్ : డోన్ పట్టణంలో సోమవారం ఉదయం చలం టీ స్టాల్ దగ్గర టీ తాగుతున్న వారిపై కారు దుసుకోచ్చింది. దీంతో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. డోన్ పట్టణంలోని తారకరామ నగర్‌కు చెందిన దసరాథ వృత్తి రీత్యా బేల్దారి. రామకృష్ణ, శ్రీనివాసులు అనే ఇద్దరు వ్యక్తులు కుడా కూలీలే అయితే ఉదయం టీ స్టాల్ దగ్గర టీ తాగుతుండగా దుర్గమ్మ గుడి దగ్గర నుండి కుర్నూలు వైపు కారు దూసుకోచ్చింది. దీంతో దసరథ కు కాలు మెడిమా భాగం పూర్తిగా తెగిపోయింది. రామకృష్ణ, శ్రీనివాసులుకు తల భాగంలో గాయాలయ్యాయి. కారు డ్రైవింగ్ స్కూలు కుంచెందినది. అయితే డ్రైవింగ్ మైనర్ బాలుడు చేసినట్లు స్థానికులు తెలిపారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆళ్లగడ్డ పట్టణ సీఐగా యుగంధర్ బాబు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణ సిఐగా యుగంధర్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రొద్దుటూరు త్రీ టౌన్ సీఐగా పనిచేస్తున్న యుగంధర్ బాబును ఉన్నతాధికారులు ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఆళ్లగడ్డ పట్టణ సిఐగా పనిచేస్తున్న చిరంజీవిని కర్నూల్ ఫ్యాక్షన్ జోన్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు యుగంధర్ బాబు పట్టణ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వీధుల్లో ఉన్న చెత్త పరిస్థితేంటి..?

విశాలాంధ్ర-వెలుగోడు : ఏ వీధి చూస్తే ఏమున్నది గర్వకారణం. ఆక్రమణలు చెత్తాచెదారం మురుగునీరు తప్ప ఇది నేటి పంచాయితీ పాలకుల నిర్వాకం. వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ నందు ఈ పరిస్థితి ఉంది. గ్రామ పంచాయితీ కార్మికులు ప్రతిరోజు ప్రధాన రహదారి వెంట శుభ్రం చేస్తున్నారు. ప్రధాన రహదారి పోస్ట్ ఆఫీస్ నుంచి, పొట్టి శ్రీరాములు సెంటర్, పాత బస్టాండు, గ్రామపంచాయతీ వరకు ఈ శుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పోలీస్ క్వార్టర్స్ కాంపౌండ్ గోడ చివరన ప్రతిరోజు శుభ్రం చేయడం ఆనవాయితీ. పట్టణంలోని వీధుల వెంట ప్రక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో, కాలువల్లో, డ్రైనేజీల్లో చెత్తాచెదారము పేరుకు పోయి దుర్గంధాన్ని వెలువరిస్తూ ఉంటుంది. గ్రామపంచాయతీ అధికారులకు ఏమాత్రం పరిశుభ్రత గురించి పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. ప్రతివీధిలో కూడా పర్యవేక్షించి, పరిశుభ్రం చేయాల్సిన ఆవశ్యకత ఉందని, ప్రజలకు ఖాళీ ప్రదేశాల్లో, డ్రైనేజీ నందు, కాలువల యందు చెత్తాచెదారం వేయకూడదని అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. చెత్తాచెదారం చెత్త బండిలో మాత్రమే వేయాలని అవగాహన కల్పించాలి.ప్రజా ప్రతినిధులు కూడా ఈ సమస్యపై స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలు కూడా పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండడానికి చెత్తాచెదారాన్ని చెత్త బండిలో మాత్రమే వేయాలని పలువురు కోరుతున్నారు.

రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా నిలవాలి

- ఇంటింటా ఉద్యోగం రావాలి
- ఉత్తమ పౌరులుగా ఎదిగి సొంత గ్రామానికి సేవలందించాలి

విశాలాంధ్ర - డోన్ : మండల పరిధిలోని బి.రామదుర్గం గ్రామం ఇంటింటా ఉద్యోగి నిలిచి జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా నిలవాలని ఎపిక్ సిస్టమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలపాల విజయకుమార్ అన్నారు. గ్రామంలో చదివిన పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, గ్రామపెద్దలు ఆధ్వర్యంలో సొంతంగా నిర్మించేందుకు ముందుకు వచ్చారు. సోమవారం బి.రామదుర్గం గ్రామ గ్రంథాలయం శంకుస్థాపనకు గ్రామ సర్పంచ్ కె.ఆలంకొండ నాగన్న అధ్యక్షతన జరిగిన శంకుస్థాపన కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా ఎపిక్ సిస్టమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలపాల విజయకుమార్ శంకుస్థాపన శిలాఫలకాన్ని, హెూప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్,హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ హిమజ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయకుమార్ హిమజలు మాట్లాడుతూ రాష్ట్రంలో రాయలసీమ గ్రామాలంటేనే కరువు కాటకాలకు నిల యంగా మారి ఫ్యాక్షన్‌కు పునాదులుగా ఉంటాయ న్నారు. అలాంటిది మండలానికి చివరి గ్రామమైన బి. రామదుర్గ గ్రామం ఏలాంటి నీటిపారుదల లేని మెట్ట భూములున్న గ్రామమని, అందరూ వ్యవసా యాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారన్నారు. తమ జీవితం తమ పిల్లలకు రాకూడదన్న ఉద్దేశంతో పిల్లలను చక్కగా చదివించుకుని పట్టుదల కృషితో ఉద్యోగులుగా మార్చిన ఘనత తల్లిదండ్రులకు దక్కిందన్నారు. చిన్న గ్రామంలోని ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు ఉండడం అభినందనీయమన్నారు. 350 కుటుంబాలను రామదుర్గం గ్రామంలో దాదాపు 80 ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు ఉండడం అభినందించదగ్గ విషయమన్నారు. దాతల సహకారంతో పూర్వ విద్యార్థుల నేతృత్వంలో జరిగే గ్రంథాలయ భవనానికి తమవంతుగా ఆర్థిక సాయం అందిస్తామని ముందుకు వచ్చారు. ప్రారంభించిన తర్వాత విద్యార్థులకు పోటీపరుచుల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు ఉచితంగా ఇస్తామని డాక్టర్ హిమజ తెలిపారు. మాజీ సర్పంచ్ కె.రామాంజనేయులు, గ్రామ పూర్వ విద్యార్థి ఆశిష్ ఇన్ఫ్రా కాన్ ప్రాజెక్టు, హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఆలంకొండ రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగి సొంత గ్రామానికి ఏదోరూపాకంగా సేవాలాందించాలని సూచించారు. రాజకీయాలకతీతంగా అందరూ కలిసి కట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పూర్వ విఆర్ఓ అప్పాల పెద్ద పుల్లారెడ్డి, గ్రంథాలయం స్థలదాతలు వద్దూరి సూర్యనారాయణ రెడ్డి, వద్దూరి గిడ్డారెడ్డి, ఎథిక్స్ ఎపిక్స్ సిస్టం ప్రతినిధి భరత్ కుమార్, పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ ఆర్టిసి ఎంప్లాయ్ కె.అలంకొండ మేఘ వర్ధుడు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి అప్పాల వెంకటేశ్వర్ రెడ్డి, పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా పూర్వ కార్యదర్శి కె ఉబ్బ పెద్దపకీరప్ప, మాజీ ఎంపిటిసి అలంకొండ జయరాముడు, పూర్వ గురువు పి.కాశీమన్న పాల్గొని ప్రసంగించారు. సభలో గ్రామ ఉప-సర్పంచ్ కె.సుంకన్న పాల్గొనగా పూర్వ విద్యార్థి,న్యాయవాది కె.ఉబ్బ చిన్న పక్కీరప్ప ముందుగా స్వాగతం పలికి వేదికపై ఆహ్వానించారు. అంతకు మునుపు అతిథులకు హారతులుపత్తి...పులతో...ముఖద్వారాం నుండి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు రద్దు చేయాలి

- రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న మోదీ
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకునే వరకు అన్ని రాజకీయ పార్టీలతో దళిత మైనార్టీ సంఘాలతో కలిసి అన్ని మత సామాజిక సంస్థల సమన్వయంతో కలసి వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని చట్టాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం ఆగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, ముస్లిం మైనార్టీ నాయకుడు హమీద్ లు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం. సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా నాయకుడు ఎం. రమేష్ బాబు అధ్యక్షతన జూపాడుబంగ్లా బస్టాండ్ నుండి వందలాది మంది ముస్లింలతో కలసితాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, రఘురాం మూర్తి, ముస్లిం మైనార్టీ నాయకులు హమీదు కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉస్మాన్‌లు పాల్గొని వారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లుకు మద్దతు ఇచ్చిన రాష్ట్రంలోని కూటమి భాగస్వామ్య పక్షాలు లౌకిక పార్టీల ముసుగులో ఉండి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు అయిన విషయం అన్నారు. ఎలాంటి చర్చ లేకుండా ఏకపక్షంగా పార్లమెంట్లో చట్టాన్ని ఆమోదించడం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన అని వారన్నారు. ఈ చట్టాన్ని వెనక్కి తీసుకునేంతవరకు ఎలాంటి త్యాగానికైనా వేనకాడ బోమని న్యాయం కోరుకునే అన్ని శక్తులతో బలమైన ఉద్యమాన్ని నిర్మించి పోరాటం చేస్తామన్నారు. మైనార్టీ ఓటుతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మైనార్టీల ద్రోహిగా మిగిలారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 11ఏళ్లలో దేశానికి ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. మత సంస్థలపై బిజెపి పెత్తనం తప్ప చేసింది ఏమీ లేదన్నారు.ఈ రాష్ట్రంలో టిడిపి కూటమి లోక్సభలోను రాజ్యసభలోను బిల్లుకు అనుకూలంగా ఓటేసి ముస్లింలకు ద్రోహం చేసిందని వారు ఏద్దేవా చేశారు. పేద ముస్లింల అభివృద్ధి కోసమే ఈ బిల్లు తెచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పకు వచ్చారని అసలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఏ బిల్లులో ఏముందో చట్టాల గురించి అవగాహన ఉందో లేదో తెలియని పరిస్థితి ఉందన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన హక్కు బిల్లుని ముందుకు తెచ్చి తర్వాత క్రైస్తవుల భూములపై కన్నేసిందని దేవాలయ భూములపైన నిగా ఉంచిందని వారన్నారు. బిజెపితో దేశానికి ప్రమాదం పొంచి ఉందని మతోన్మాద రాజ్యాంగ విరుద్ధ చర్యలపై పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపుని చ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుండి మత ద్వేషాలు సృష్టిస్తూ హిందూ, ముస్లిం, క్రైస్తవులను విభజిస్తూ పరిపాలన కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ బాధ్యత మన పైన ఉందని దీనికోసం మరో స్వాతంత్ర పోరాటానికి సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మాగబుల్ బాషా,నరసింహ, ముస్లిం మైనార్టీ మండల నాయకులు సలీమ్, ఆవాజ్ కమిటీ మండల నాయకుడు ఎం.శంషాద్ ఖాన్, డ్రైవర్ బాషా,ఖాజా,రఫీ, నజీర్,వందలాది మంది ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమిస్తామని చట్టాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం ఆగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు హెచ్చరించారు. సోమవారం ఆత్మకూరు సిపిఐ తాలూకా కార్యదర్శి ప్రతాప్ అధ్యక్షతన నిరసన ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు,జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, సీనియర్ నాయకులు ఇస్మాయిల్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ,కొత్తపల్లి మండ కార్యదర్శి వెంకటసివుడు,మహిళ సంఘం మూర్తుజాబీ, జ్యోతి, ఏఐటీయూసీ నాయకులు చాంద్ బాషా, లల్లు, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లును నిరసిస్తూ సిపిఐ జిల్లా సమితి పిలుపు మేరకు నంద్యాల పట్టణం శ్రీనివాస సెంటర్ లో సిపిఐ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నల్ల జెండాలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, ప్రసాద్, నంద్యాల ముస్లిం జేఏసీ గౌరవాధ్యక్షులు ఎస్.అబులైస్, ఎస్డిపిఐ అధ్యక్షుడు ఇజాస్ హుసేన్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సోమన్న, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, ఎస్డిపిఐ కార్యదర్శి కరీముల్లా, నాయకులు నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-డోన్ : వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును అపాలని, వక్ఫ్ బిల్లు

రాజ్యాంగ వ్యతిరేకమేనని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ అన్నారు. సోమవారం భారతవక్ఫ్ బోర్డు సవరణ బిల్లును కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)ఆధ్వర్యంలో స్థానిక డోన్ గాంధీ సర్కిల్‌లో వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును నిరసనగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, మండల కార్యదర్శి నారాయణ, మండల సహాయ హుస్సేన్ పీరాఏఐటీయూసీ నియోజవర్గ కార్యదర్శి అబ్బాసు, ఆటో యూనియన్ జిల్లా నాయకులు అన్వర్, చేతి వృత్తిదారుల సమైక్య జిల్లా కార్యదర్శి రామ్మోహన్,మండల కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్,వెంకటేష్ గౌడు,ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బేతంచేర్ల : దేశంలో ముస్లిం మైనారిటీ ప్రజల హక్కులను కాలరాసే వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లును పార్లమెంటులో రాజ్యసభలో ఏకపక్షంగా ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా బేతంచర్ల పట్టణంలోని పాత బస్టాండ్ నందు సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్

నాయకులు ఎల్లయ్య, మైనారిటీ సోదరులు పిట్టల జాకీర్ హుస్సేన్, నజీర్, ముల్లా సయ్యద్, యువ నాయకులు కమల్, ఆరిఫ్‌ల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి పట్టణ కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సిపిఎం మండల నాయకులు కలాం, వెంకటరాముడు, నాగేశ్వరరావు, శ్రీను, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ప్రదీప్,ఎల్లకృష్ణ, ముస్లిం మైనారిటీ నాయకులు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ప్యాపిలి : కేంద్ర ప్రభుత్వం, ఏకపక్షంగా ఆమోదించడాన్ని నిరసిస్తూ, సోమవారం ప్యాపిలి పట్టణంలో సి.పి.ఐ ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, సహాయ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకటేషె,వీరి సమక్షంలో బస్టాండ్ ఆవరణంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, ప్యాపిలి ముస్లిం మత పెద్దలు మస్తాన్ ఖాన్, చాంద్ బాషా, గఫూర్, వీరి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు మసీదు నుండి బస్టాండ్ వరకు మోడీ డౌన్ డౌన్ అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఖాదర్ బాషా, రఫీ, హలం, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : దేశంలో ముస్లిం మైనారిటీలను అణగదొక్కేందుకు కేంద్రం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిందని గోస్పాడు మండల కార్యదర్శి జి.హరినాథ్ ఆరోపించారు. సిపిఐ జిల్లా సమితి పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలో మండల కార్యదర్శి హరినాథ్ అధ్యక్షతన నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ రాష్ట్ర సమితి నాయకుడు జిలాని భాష, గోస్పాడు గ్రామ శాఖ కార్యదర్శి మౌల, మౌలాలి, ప్రజానాట్యమండలి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 08, ఏప్రిల్ 2025

టెన్నిస్ క్రీడాకారిణిని అభినందించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మార్చి 20 నుండి 23 వరకు అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ టెన్నిస్ క్రీడలలో పాల్గొని రెండు బంగారు పతకాలు సాధించిన ఇండియన్ డెఫ్ టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్‌ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అభినందించారు. జాతీయ టెన్నిస్ మహిళల సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించిన టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్‌ను సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ షేక్ జఫ్రీన్ మార్చి 20 నుండి 23 వరకు అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ క్రీడలలో పాల్గొని మహిళల సింగిల్స్ విభాగంలో బంగారు పతకం సాధించారని, అదే విధంగా నంద్యాలకు చెందిన సాయి చందన్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం సాధించడం అభినందించాల్సిన విషయమన్నారు. తద్వారా 2025 నవంబర్ నెలలో జపాన్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఆమె అర్హత సాధించారని, భవిష్యత్తులో మరింత ప్రతిభ చూపి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, డీసీఓ రామాంజనేయులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలి : ఇన్సాఫ్ కమిటీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సోమవారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం వద్ద ఇన్సాఫ్ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఇన్సాఫ్ నగర నాయకులు అన్వర్ భాష అధ్యక్షత వహించగా ఇన్సాఫ్ జిల్లా నాయకులు రాజా సాహెబ్, సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు జిల్లాలు మహమ్మద్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో అన్ని పార్టీలన్నీ వ్యతిరేకిస్తున్నప్పటికీ పార్లమెంట్‌లో మెజార్టీ ఉందని అహంకారపూరితముతో బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింప చేసిందన్నారు. దేశంలో అన్ని మతాలను సమానంగా చూస్తా మని రాజ్యాంగం పైన ప్రమాణం చేసి మంత్రులు, ప్రధాన మంత్రులు ఓ మతంపై కక్ష పెంచుకొని పదేపదే వారికి సంబంధించిన చట్టాలను సవరణ చేయడం దుర్మార్గమన్నారు. హిందూ ముస్లింల మధ్య గొడవలు పెట్టి ఆ గొడవల్లో వచ్చే మంటలలో చలి కాచుకోవాలనే ప్రయత్నంలో బీజేపీ ప్రభుత్వం ఉన్నదన్నారు. గతంలో ఎన్‌ఆర్‌సీ ఆర్టికల్ 357, త్రిబుల్ తలాక్, వక్ఫ్ సవరణ బిల్లు ఇలా అనేక రకాల బిల్లులు ముస్లింలకు సంబంధించినటివి తీసుకురావడం వారి సహనాన్ని పరీక్షించినట్లు ఉంటుందని 8 లక్షల 70 వేల ఎకరాల ప్రాపర్టీ ఉన్న వక్ఫ్ బోర్డ్ అస్తులన్ని అన్యాక్రాంతం అయ్యాయ యన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే రద్దు చేయాలని డిమండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మహేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, రసూల్, సయ్యద్, షరీఫ్ మున్ని, ఆశా బేగం సోఫియా గౌస్, మునీర్, ముస్లిం సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

విశాలాంధ్ర-గూడూరు: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సోమవారం నుండి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు గూడూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రమణ తెలిపారు. పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు స్థానిక ప్రభుత్వ కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని సూచిం చారు. కళాశాల నందు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులలో ఇంగ్లీషు తెలుగు మీడియం అందుబాటులో ఉందని గుర్తు చేశారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్త కాలతో పాటు నోటు పుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో సోమవారం ఫ్రెండ్స్ సంస్థ ఆధ్వర్యంలో నాగరాజు, సతీష్, రఘు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు, సుదూర ప్రాంతాల నుంచి పలు రకాల పనులపై వచ్చే ప్రయాణికుల కోసం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విశాలాంధ్ర-గూడూరు: నగర పంచాయతీ టీడీపీ కౌన్సిలర్ షేక్ కలాం బాష బాబాయి, వ్యాపారవేత్త సుభాహన్‌కు ఇటీవల కాలికి గాయం కావడంతో శస్త్ర చికిత్స అనంతరం గూడూరు చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి స్థానిక పార్టీ నేతలతో కలిసి సుభాహాన్‌ను పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నేతలు, శ్రేణులు ఐక్యంగా ఉంటూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లాలో మూడేళ్ల పాటు అదనపు జిల్లా జడ్జీలుగా పని చేసిన వారిని రాష్ట్ర హైకోర్టు సాధారణ బదిలీలో భాగంగా వివిధ ప్రాంతాలకు బదిలీ చేసి, వారి స్థానాలను భర్తీ చేస్తూ ఉత్తర్ల మేరకు సోమవారం జారీ చేసింది. మొదటి అదనపు జిల్లా జడ్జిగా పనిచేస్తున్న జి.భూపాల్ రెడ్డిని విజయవాడ ఏసీబీ కోర్టుకు బదిలీ చేసి ఆయన స్థానంలో కాకినాడలో పని చేస్తున్న కమలాదేవిని నియమించారు. ఆరో అదనపు జిల్లా జడ్జిగా పనిచేస్తున్న పి.పాండు రంగా రెడ్డిని కృష్ణాజిల్లా మచిలీపట్నంకు బదిలీ చేసి, ఆయన స్థానంలో నంద్యాలలో పని చేస్తున్న మూడో దినపు జిల్లా జడ్జిగా వాసును నియమించారు. ఒంగోలులో పనిచేస్తున్న అమన రాజును నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జిగా బదిలీ చేశారు. అనంతపురంలో పనిచేస్తున్న ఎం.శోభారాణి ఖాళీగా ఉన్న కర్నూల్ సిబిఐ కోర్టు న్యాయమూర్తిగా బదిలీ చేశారు. అనకాపల్లిలో పనిచేస్తున్న ఎన్.శ్రీవిద్యను ఖాళీగా ఉన్న ఏసీబీ కోర్టు న్యాయమూర్తిగా నియమించారు.

విశాలాంధ్ర - తుగ్గలి: సోమవారము మండల కేంద్రమైన తుగ్గలి లోని ఎస్సీ కాలనీలో గ్రామ ప్రజలు సుంకులమ్మ విగ్రహ ప్రతిష్టను భక్తిశ్రద్ధలతో చేశారు. గతంలో ఉన్న పురాతనమైన ఆలయాన్ని తొలగించి నూతన ఆలయాన్ని నిర్మించి ఆ ఆలయంలో సుంకులమ్మ అమ్మ వారిని వేద పండితులచే హెూమం చేసి ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామంలోనే ఆడపడుచులు ఒడి బియ్యంతో కొత్తబట్టలో ధరించి, ఆలయంలో పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు.

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి రాయలసీమ యూనివర్సిటీలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయ్ కుమార్ నాయుడు హర్షం వ్యక్తంచేశారు. వర్సిటీ వీసీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఎన్‌డీఎఫ్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బోధనా విధానాలను మెరుగు పరచుకోవడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగానికి ఉన్న అవకాశాలను ఆయన సోదాహరణంగా వివరించారు. ఆరురోజులపాటు జరగనున్న ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఈ నెల 12వ తేదీ శనివారం ముగియనుందని ఆయన వివరించారు.

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: తల్లి, నవజాత శిశువుల ఆరోగ్యం విషయంలో ఆరోగ్యకరమైన ప్రారంభం - ఆశాజనక భవిష్యత్తు నినాదంతో ముందుకు సాగాలని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ అన్నారు. సోమవారం కర్నూలు మెడికల్ కాలేజీలో కమ్యునిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో న్యూ లెక్చరర్ గ్యాలరీ యందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఏప్రిల్ 7ను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తల్లులు గర్భిణిగా ఉన్న సమయంలో బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం, టీకాలు, సురక్షితమైన ప్రదేశంలో కాన్పులు కావడం, కాన్పు తర్వాత తల్లి, బిడ్డల అరోగ్యం విషయంలో ప్రతిష్టమైన ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం ద్వారా తల్లి, పిల్లల భవిష్యత్తు ఆశాజనకంగా ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు.

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: నగరంలోని గాయత్రి ఎస్టేట్లో ఉన్న శ్రీ గురుదత్త పాలి క్లినిక్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిరుపేదలకు ఆయన పండ్లు, ఆకుకూరలు, కూరగాయలను పంపిణీ చేశారు. సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ కలుషితమైన నీరు తీసుకోవడం వల్ల నీళ్ల విరోచనాలు, టైఫాయిడ్, పసరికలు వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పరిశుభ్రమైన నీటిని, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడం మంచిదని వివరించారు.

ప్రగతి పనులను వేగవంతం చేయండి : మంత్రి

- నగరపాలక అధికారుల సమీక్ష మంత్రి టీజీ భరత్
- రహదారుల పనుల్లో జాప్యం చేయొద్దు
- పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- తాగునీటి సరఫరా మరింత మెరుగుపరచండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో ప్రగతి పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు, అన్ని విభాగాల అధికారులతో నగరాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు సంబంధించి రహదారుల నిర్మాణ పనుల్లో జాప్యం చేయొద్దని పేర్కొన్నారు. రాజ్‌విహార్ సమీపంలో హంద్రీ ఒడ్డున బండ్ రోడ్డు, మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ, రెండోవ పోలీసు పటాలం నందు బైపాస్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పాతబస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, వినాయక ఘాట్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగిస్తూ, రహదారులను ఆక్రమించిన తోపుడు బండ్లను తొలగించాలని ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ కూడలి అభివృద్ధి చేయాలని, స్కాడ వ్యవస్థ పటిష్టంగా నిర్వహించాలని, స్పీడ్ బ్రేకర్లకు వాహనదారులు గుర్తించేలా రంగులు వేయాలని సూచించారు. తాగునీటి సరఫరా రాత్రివేళల్లో కాకుండా, సాధ్యమైనంత వరకు పగటిపూటే సరఫరా చేయాలని ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో సైతం తాగునీటిని అందించాలన్నారు. తాగునీటి సరఫరాపై ఫిర్యాదు రాకూడదని స్పష్టం చేశారు. పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. శంకుస్థాపనలు చేసిన రహదారులు, మురుగు కాలువలు, మరుగుదొడ్లు వంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పూడికతీత పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. దోమల సమస్య పరిష్కరించాలని, కుక్కల బెడద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, 107 బహిరంగ మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, మౌలిక వసతుల కల్పన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వెల్లడించారు. పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, తమ ఫ్యాక్టరీ నుండి హైపో ద్రావణం ఉచితంగా అందజేస్తున్నామని, వాటి ద్వారా దోమల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటీ ప్లానర్ ప్రదీప్, ఆర్‌ఓ జునైద్, టీపీఆర్‌ఓ వెంకటలక్ష్మి, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, మంజూర్ బాష, వెటర్నరీ డాక్టర్ మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్స్ అసోసియేషన్‌లోకి చేరికలు

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మంత్రాలయం ప్రాజెక్ట్, పెద్దకడబూరు, ఆల్వి సెక్టర్ల నుండి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సభ్యులు ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఏపీ అంగన్వాడీ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ లో జిల్లా ఉపాధ్యక్షురాలు జానకి ఆధ్వర్యంలో తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత ఏఐటీయూసీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి, ఓబీ నాగరాజు, పత్తికొండ ప్రాజెక్ట్ కన్వీనర్ కాంతమ్మ, ఆదోని అర్బన్ ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు వీరేష్ పాల్గొని ప్రసంగించారు.అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్, రాష్ట్రవ్యాప్త జిల్లా వ్యాప్త సమస్యల గురించి ప్రస్తావించారు. అనంతరం లలితమ్మ మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటో తేదీ నుండి, రాష్ట్ర ప్రభుత్వం, బాల సంజీవిని 2.0 వెర్షన్ లో అనేక సమస్యలు ఉన్నాయని, వాటన్నింటినీ పరిష్కరించినచో, బాల సంజీవినియాప్ 2.0 వర్షన్‌లో పనిచేయటానికి ఎలాంటి అభ్యంతరాలు లేవన్నారు. రెండో తేదీ రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో, కమిషనర్ గౌరవనీయులు వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణతో 3 గంటల సుదీర్ఘ చర్చలు జరిపామని, చర్చలలో ఇది ప్రాథమికంగా ట్రైల్స్ మాత్రమేనని,పనిచేసే సందర్భంలో వచ్చినటువంటి ఇబ్బందులు అన్నింటిని మళ్లీ మళ్లీ చర్చించి, కొత్త వర్షన్ లో మార్పులు చేద్దామని తెలియజేశారని అంగన్వాడి టీచర్లకు తెలియజేయడం జరిగింది. ప్రభుత్వము ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, అంగన్వాడి చిన్నారులకు, టేక్ హెూమ్ హెూమ్ రేషన్‌తో, మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని, ప్రభుత్వ అధికారులు సంబంధిత అధికారులు, సెలవులు వెంటనే ప్రకటించాలన్నారు. అనంతరం మంత్రాలయ ప్రాజెక్ట్ కమిటీ వేశారు. కన్వీనర్‌గా సుశీల, కో కన్వీనర్లుగా, రత్నమ్మ, ఖాజాబీ, రమీజాబీ, సెక్టర్ లీడర్లు మాధవి, మని, సువార్త వీరితోపాటు 40 వర్కర్లు, హెల్పర్లు సభ్యులుగా చేరారు.

ఉచిత విద్యుత్తుపై దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర - కోడుమూరు: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుపై చేనేత కార్మికుల నుంచి ధ్రువీకరణ పత్రాలతో కూడిన దరఖాస్తులను స్వీకరించారు. సోమవారం పట్టణంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో కర్నూలు చేనేత, జౌళిశాఖ ఏడిఓ సత్యం చేనేత కార్మికుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగుడే మాధవస్వామి ఆధ్వర్యంలో చేనేత కార్మికులు గ్రామపంచాయతీ కార్యాలయం చేరుకుని ఆయనకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుకు అర్హులైన అర్హులైన చేనేత కార్మికుల వివరాలతో కూడిన ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు ఫారంలు అందజేశారు. ఈ సందర్భంగా బుగిడె మాధవస్వామి మాట్లాడుతూ 200 యూనిట్లు అమలు కావడం ఏదో కాస్త ఊరట కలిగిందని అన్నారు. చేనేత కార్మికులకు మార్కెటింగ్ సౌకర్యం, యార్డ్ డిపోలో ఏర్పాటు చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అధ్యక్షులు ఎస్ మహబూబ్ బాష, కె.శ్రీరాములు, సోమ మోహన్, ఎస్. నరేంద్ర, బి.మధు తదితరులు పాల్గొన్నారు.

కావలెను

A.P. Transco, Carrying CBD.Gang EHT line works of EHT 400 KV Lines Section. Naroor నందు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పని చేయుటకు క్రింద కనబరిచిన Worker కావలెను.
Highly Skilled
BC-A(W): Qualification: Vth Class Pass
Age : 18 to 35 Years below.
గమనిక: 400 KV Towers ఎక్కుట మరియు Moving on Julas (Rope Cradile) తెలిసి వుండవలెను. పైతెలిపిన Postకు చేయుటకు అభ్యర్థులు కావలెను. అర్హత ఉన్నవారు 15 రోజుల లోపు తమ Bio-Dataతో పాటు Vth Class Pass, Caste Certificate మరియు ఆధార్‌కార్డులను జతచేసి ఈ క్రింది చిరునామాకు పంపగలరు.
జి.భాస్కర్ రెడ్డి,
కాంట్రాక్టర్,
సెల్: 9703732540

మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని : నిబంధనలు పాటించకుండా అనుమతులులేని మినరల్ వాటర్ ప్లాంట్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ పట్టణ, మండల కార్యదర్శి సుదర్శన్, కల్లుబావిరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ మోరియా భరద్వాజ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న కొన్ని మినరల్ వాటర్ ప్లాంట్‌కు లైసెన్సు లేకుండా ఐఎస్ఐ గుర్తింపు లేకుండా వాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్నారని ప్రభుత్వ అనుమతి లేకుండా కొనసాగుతున్న మినరల్ వాటర్ ప్లాంట్లపై అధికారులు తనిఖీ చేయకుండా యజమాన్యంతో కుమ్మక్కై తూతూమాత్రంగా తనిఖీ చేసి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. తక్షణమే వాటర్ ప్లాంట్ యజమానులపై చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి విజయ్ కుమార్, ఏపీ రైతు సంఘం నాయకులు మదిరె ఎల్లప్ప, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు బసాపురం లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికి చేరుకున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర -వెల్దుర్తి: మండలంలోని బొమ్మిరెడ్డిపల్లిలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గిరినాథ్ చౌదరి హత్య అనంతరం గ్రామాన్ని వదిలిన హత్యకేసులో ముద్దాయిలుగా ఉన్న వైసీపీ మద్దతుదారులు సోమవారం హైకోర్టు ఉత్తర్వులతో పోలీసుల రక్షణతో తిరిగి గ్రామంలోకి అడుగు పెట్టి వారి ఇళ్లకు చేరారు. ఇరువర్గాల వారితో పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య మాట్లాడి కోర్టు ఉత్తర్వుల మేరకు గ్రామంలో వదిలినట్లు తెలిసింది. అల్లుగుండు పెట్రోల్ బంక్ వద్ద నుంచి పోలీస్ పహారా నడుమ దాదాపు 25 కుటుంబాలను గ్రామంలోకి తీసుకువచ్చారు. అయితే వైసీపీ నాయకులు చక్రపాణిరెడ్డికి చెందిన కారు అద్దాలను తెదేపా మద్దతుదారులు కొందరు పగులగొట్టినట్లు బాధితులు తెలిపారు. ఆ కుటుంబసభ్యులు గ్రామం నుంచి వెనుతిరిగినట్లు సమాచారం. దీంతో డీఎస్పీ ఆధ్వర్యంలో వెల్దుర్తి, కర్నూలు సీఐలు మధుసూధన్ రావు, రామయ్య నాయుడుల పర్యవేక్షణలో వెల్దుర్తి, క్రిష్ణగిరి ఎస్సైలు అశోక్, మల్లికార్జున, పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్, పోలీస్ బందోబస్తు చర్యలు చేపట్టారు. పోలీస్ అధికారులు మాత్రం గ్రామంలో పికెట్ ఏర్పాటుచేసి పర్యవేక్షిస్తున్నామన్నారు.

139 మే డేను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు: మేడేను జయ ప్రదంచేయాలని ఏఐటీ యూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్పు కోరారు. సోమవారం నగర ఏఐటీ యూసీ జనరల్ బాడీ సమావేశం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావే శానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ హాజరై ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫ్లవం చెందని వారు విమర్శించారు. 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని కార్మిక హక్కుల పరిరక్షణ దినంగా ఎర్రజెండా తోరణాలు కట్టి పెద్ద ఎత్తున ప్రదర్శనలు, సభలు పెట్టి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి టి.రామాంజనేయులు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.ఈశ్వర్, నాగరాజు, గణేష్ ఈశ్వర్ రెడ్డి భవనర్మాణ కార్మిక సంఘం నాయ కులు రెహమాన్, నల్లన్న, కృష్ణ, ఇర్మియ, రేణుక, హెూటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం, పులగం మద్దిలేటి, నరసింహులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం ప్రోత్సాహం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహంగా రాష్ట్ర ప్రభుత్వం ల్యాప్ టాప్‌లను, సెల్ ఫోన్లను అందచేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూ రు చేసిన 3 ల్యాప్ టాప్‌లు, 2 సెల్ ఫోన్లను జిల్లా కలెక్టర్ విభిన్న ప్రతిభా వంతులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం పాలిటెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్‌లను, ఇంటర్మీడియట్ కోర్సు పూర్తి చేసిన విభిన్న ప్రతిభా వంతులకు సెల్ ఫోన్లను అందజేయడం జరుగుతోందన్నారు. జేసీ డా.బి.నవ్య, డిఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, సహాయ సంచాలకులు రయీస్ ఫాతిమా పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత పాటించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో తప్పనిసరిగా పాదర్శికత పాటించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 9 అర్జీలు వచ్చాయి. ప్రధానంగా 42వ వార్డు రాజీవ్ నగర్ నందు తాగు నీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు సుబ్బయ్య, సుబ్బమ్మ, కే.సి. కెనాల్ శుభ్రపరిచి, చెత్తాచెదారం వేయకుండా ప్రజలకు నిబంధనలు పెట్టి, అవగాహన కల్పించాలని సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు) జిల్లా ఇంఛార్జ్ హరిష్ కుమార్ రెడ్డి, స్థానికులు మల్లమ్మ, తిలక్, ఎంఎం విల్లాస్ నందు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు శివప్రసాద్, ఉదయ్ కిరణ్, కృష్ణ నగర్ నందు డ్రైనేజీ ఎక్కువ ఎత్తులో ఉందని, తద్వారా మురుగు నీరు తమ ఇళ్ళలోకి వస్తున్నాయని స్థానికులు అశోక్ ఆచారి, సురేష్ కుమార్, సాయికిరణ్ కోరారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, సూపరింటెండెంట్లు క్రిస్టోఫర్, స్వర్ణలత, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

అశోక్ ఉమెన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా టెక్నికల్ ఫెస్ట్

విశాలాంధ్ర కర్నూలు ఎడ్యుకేషన్: అశోక ఉమెన్ ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ క్యాంపస్‌లో టెక్నికల్ ఫేస్ట్ ఆవిష్కర్ ఉత్సాహభరితంగా నిర్వహించబడింది విద్యార్థుల్లో సృజనాత్మక పరిశోధన, ప్రవీణ తను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ వేదిక జరగడం విశేషం. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలన నుండి ఇతర రాష్ట్రాల నుండి 500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. పోస్టర్ ప్రజెంటేషన్ పేపర్ ప్రజెంటేషన్ ప్రదర్శించారు. ముఖ్యంగా ససేనాబిలిటీ ఆటోమేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గ్రీన్ టెక్నాలజీ వంటి ఆధునిక అంశాలపై ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు దర్శనాలను ప్రముఖ విద్యావేత్తలు జోరీలుగా వివరించి తన విలువైన సూచనలు అందించారు. డాక్టర్ ఆర్.సీతారాం, ప్రొఫెసర్ జి.శ్రీధర్ డాక్టర్ వి.నరసింహులు డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ టి.స్వాతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ఆర్.నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక ప్రతిభను ప్రదర్శించడానికి ఒక గొప్ప వేదికగా నిలిచింది. సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను కనుకోవాలని, ఆలోచనలు విద్యార్థులలో పెంపొందించిందన్నారు. అశోక మహిళా ఇంజనీరింగ్ కళాశాల సీఈవో హరికృష్ణ మాట్లాడుతూ ఇలాంటి ఈవెంట్లను నిర్వహించడం వల్ల ఇంజనీరింగ్ కాలేజీ విద్యా, సాంకేతిక రంగాల్లో జ్ఞానం, వృత్తిపరమైన అభివృద్ధికి గణనీయమైన సహకారం అందించగలవు అని అన్నారు.

డబ్బులు వసూలు చేస్తున్న హాస్పిటళ్లను సీజ్ చేయాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైం: ఆరోగ్యశ్రీ పేరుతో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఆసుపత్రిని వెంటనే సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు బసాపురం లింగప్ప డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు బసాపురం లింగప్ప మాట్లాడుతూ ఆదోనిలో కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ పేరుతో పల్లె టూరు నుండి వస్తున్న పేద ప్రజల నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. పేషెంట్లకు ఆరోగ్యశ్రీ పేరుతో ఉచితంగా చికిత్స చేస్తామని చెప్పి చికిత్స చేసిన తర్వాత ఆరోగ్యశ్రీ డబ్బులు ఈ చికిత్సకు వైద్యానికి సరిపోలేదు మెడిసిన్‌కు సరిపోలేదని చెప్పి, అదనంగా వేలకు వేలు డబ్బులు వసూలు చేస్తున్నారని, కావున అటువంటి హాస్పిటల్‌పై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందుతున్న రోగులకు వారి పక్కన ఉన్న వారికి భోజనాలు సరిగా పెట్టడం లేదని, డాక్టర్లు రాసే మెడిసిన్‌కు బదులు తక్కువగా వచ్చే అదే డ్రగ్ సంబంధించి వేరే మెడిసిన్ ఇస్తూ డబ్బులు చేసుకుంటున్నారని సబ్ కలెక్టర్కు తెలిపారు. వెంటనే ఇటువంటి హాస్పిటల్‌పై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు చరణ్, విరేష్, నాగరాజు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 08, ఏప్రిల్ 2025

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నందికొట్కూరు : రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని మల్యాల గ్రామంలో మార్క్ఫెడ్ అధికారులు ఏర్పాటు చేసినటువంటి విత్తన కొనుగోలు కేంద్రానీ ఎమ్మెల్యే జయ సూర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో రైతాంగం బాగుపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేస్తుందన్నారు. ప్రస్తుతం మార్క్ఫెడ్ ద్వారా కంది మద్దతు ధర రూ.7550, మినుములు రూ.7400, సెనగలు రూ.5650 కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా 50 శాతం సబ్సిడీపై రైతులకు హెూండా స్ప్రేర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు రైతులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, వ్యవసాయ ఏడీఏ విజయ శేఖర్, మండల వ్యవసాయ అధికారి షేక్షావలి, మార్క్ఫెడ్ అసిస్టెంట్ మేనేజర్ అనూష, గ్రామ సర్పంచ్ ఉమాదేవి, గ్రామ టిడిపి నాయకులు అంజి, రైతు సేవ సిబ్బంది, రైతు సోదరులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : స్వచ్ఛంద సంస్థలు అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం పథకం కింద గుర్తించిన విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్స్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించడం కొరకు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంటారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్లడ్ లో ప్రివెంటివ్ రిపోర్ట్స్ చేపించుకున్నట్లయితే మనిషిలో కనవడని వ్యాధులు ఏమన్నా ఉంటే బయటపడతాయని, వెంటనే వైద్యం తీసుకుంటే సంబంధిత వ్యాధులనుండి తప్పించుకోవచ్చు అన్నారు. పైకి ఆరోగ్యంగా కనబడుతు కూడా అకస్మాత్తుగా మరణానికి గురైన యువత కూడా ఉన్నారు, కావున ప్రతి మనిషి కి హెల్త్ చెకప్ చాలా అవసరం అని అన్నారు. కర్నూలు కు త్వరలో స్కిన్ సెంటర్ ను తీసుకు వస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ వారు తెలియజేయడం చాలా సంతోషం అన్నారు, అందులో ఆంధ్రప్రదేశ్లోని మొట్టమొదటి స్కిన్ సెంటర్ మన కర్నూలుకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటివారిని ఇంకా ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అన్నారు. కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తీ పాటి నాగరాజు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు క్షేత్రస్థాయిలో వైద్య సేవలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవలు అందిస్తున్నారు వారికి కృతజ్ఞతలు అన్నారు. వైద్య పరంగా చూస్తే రాయలసీమకే కాకుండా తెలంగాణ నుంచి కూడా కర్నూలు ఆసుపత్రికి వస్తుంటారని కాబట్టి ఈ హాస్పిటల్ ను అభివృద్ధి చేసుకోవడం ఎంతైనా అవసరమని అన్నారు..జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో స్వచ్ఛంద సంస్థల వారు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసినపుడు ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు క్షేత్రస్థాయిలో విభిన్న ప్రతిభావంతులను గుర్తించి జిల్లాలోని 38 మంది ప్రతిభావంతులకు వీల్ చైర్స్ను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ వారు స్కిన్ సెంటర్ ను ఆంధ్రప్రదేశ్లోనే మొట్టమొదటగా కర్నూలులో ఏర్పాటు చేయబోతున్నందుకు చాలా సంతోషమని కలెక్టర్ తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ గోవిందరెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీని 2004 వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనంతరం జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం పథకం కింద గుర్తించిన విభిన్న ప్రతిభావంతులకు 38 వీల్ చైర్స్ను, రెడ్ క్రాస్ సొసైటీలో ప్రతిభ కనబరిచిన సభ్యులకు ప్రశంసా పత్రాలను అతిథులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ మహేంద్ర కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ వెంకటకృష్ణ, కార్యవర్గ సభ్యులు డాక్టర్ కెవి సుబ్బారెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, దోనపాటి ఎల్లారెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ రయిస్ ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

సోమన్న బడి అమ్మ ఒడి పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధి లోని కంబద హాల్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో గణితోపాధ్యాయుడుగా పని చేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్న 67వ పుస్తకం బడి అమ్మ ఒడి పుస్తకావిష్కరణ హైదరాబాద్లోని తాజ్ మహల్ హెూటల్లో సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంటు సభ్యులు డా.కె.లక్ష్మణ్, వాల్మీకి సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ గౌరవాధ్యక్షులు, విశ్రాంత భూగర్భ గనుల శాఖ అధికారి డా.వి.డి.రాజగోపాల్, తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీ శంకర్, విశ్రాంత అటవీశాఖ అధికారి ఎ.ఎల్.కృష్ణారెడ్డి, అధ్యక్షులు డా.వి.ఎస్.రావు శ్రీరామ నవమి సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న, అచిర కాల వ్యవధిలో 66 పుస్తకాలు రచించి, పలు చోట్ల వాటిని ఆవిష్కరించిన గద్వాల సోమన్న అవిరళ కృషిని గుర్తించి సత్కరించారు. సన్మాన గ్రహీత, కృతికర్త గద్వాల సోమన్నను తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలి

విశాలాంధ్ర - హెూళగుంద: ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ న్యూటన్ కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ న్యూటన్, సీహెచ్ఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మహిళా సిబ్బంది, ఆశ వర్కర్లు ప్లే కార్డులు ప్రదర్శిస్తూ పురవీధుల గుండా నినాదాలు ఇచ్చారు. వైద్యాధికారి డాక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య సూత్రాలను పాటించి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. వడదెబ్బ సోకకుండా తగిన జాగ్రత్తలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆస్పత్రిలోకి వస్తే చికిత్స అందిస్తామని అన్నారు. ర్యాలీలో వైద్యాధికారి డాక్టర్ న్యూటన్, సీహెచ్ఓచంద్రశేఖర్, ఎంఎల్హెచ్పీ మంగమ్మ, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వొకేషనల్ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్: కర్నూలు బి.క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో సోమవారం నాడు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఏడవ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్నారని, ధూమపానం, మద్యపానం, జంక్ ఫుడ్ తదితర వాటి వినియోగం వలన కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ, ఆరోగ్యమే మహా భాగ్యం అని, ఆరోగ్య వంతమైన జీవితం కోసం ప్రతి రోజూ నడక, వ్యాయామం చేయడం అలవరచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మల్లికార్జున, విజయశేఖర్, సోమేష్, సుజాత పాల్గొన్నారు.

హెూరా హెూరీగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-పాణ్యం: మండల పరిధిలోని నెరవాడ గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ చెన్నకేశవ సీతారామాంజనేయ స్వామి వారి తిరుణాల సందర్భంగా సోమవారం హెూరాహెూరీగా వృషభ రాజుల బండలాగుడు పోటీలు ముగిశాయి. ముందుగా ఈ బండలాగుడు పోటీలను గ్రామ టిడిపి నాయకుడు, ఫెస్టివల్ కమిటీ సభ్యుడు నూక అమరసింహారెడ్డి, ఆర్జీయం విద్యాసంస్థల అధినేత మిద్దె శివరాం ప్రారంభించడం జరిగింది. ఈ పోటీలలో మొదటి బహుమతి పెద్ద కొట్టాల గ్రామం బోరెడ్డి కేశవరెడ్డి చెందిన ఎద్దు 80 వేల రూపాయలు, రెండో బహుమతి నాగర్ కర్నూల్ పెద్ద కొత్తపల్లి మండలం వెంకటేశ్వరరావు రూ.60 వేల, మూడో బహుమతి వణికెందిన్నె గ్రామం తలారి పెద్ద శిరమయ్య రూ.40 వేల, నాలుగవ బహుమతి ఏ కోడూరు గ్రామం చాగంటి నాగ మల్లికార్జున రెడ్డి రూ.20 వేలు, ఐదవ బహుమతి ఉమ్మడి విజేతలుగా నిలిచిన ఎడ్ల యజమానులకు రూ.10 వేలు అందజేయడం జరిగింది. బండలాగుడు పోటీలకు బహుమతులకు సహకరించిన దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

సర్వేయర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో రెవెన్యూ సర్వేయర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సర్వేయర్స్ ను తహశీల్దార్ అభినందించారు. అనంతరం ఆళ్లగడ్డ తాలూకా సర్వేయర్ల సంఘం అధ్యక్షులు రవి ప్రకాష్ మాట్లాడుతూ వేసవి సందర్భంగా ఆయా గ్రామాల నుండి రెవెన్యూ కార్యాలయానికి తమ సమస్యలు, అర్జీలు ఇవ్వడానికి వచ్చే రైతులు మరియు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి బ్రహ్మయ్య, సీనియర్ అసిస్టెంట్ రాముడు, విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ స్వప్న, వీఆర్వోలు గోవిందరెడ్డి, సంజీవ రాయుడు, రామకృష్ణ, ఓబులేసు, గుమ్మన్న, పరమేశ్వర్ రెడ్డిాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ఉత్పత్తులతో ఆరోగ్యంగా ఉంటారని తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, ఏఓ రంగనేతాజీలు తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు విక్రయ స్టాల్ను మాస్టర్ ట్రైనర్ నాగేశ్వరరెడ్డి, పెద్దవంగలి, శెట్టివీడు యూనిట్ ఇన్చార్జ్లు కదిరిబాష, నిరంజన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యకరమైన కూరగాయలు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి సోమవారం ఈ స్టాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రసాయనాలు, పురుగుమందులతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తినడం వలన అనేక జబ్బులకు గురవుతున్నామని తెలిపారు. ఆరోగ్యం కోసం ఎలాంటి రసాయనాలు, పురుగు మందులు వాడకుండా సేంద్రీయ ఎరువులు, కషాయలతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓలు అనురాధ, న్యాంతుల్లా, పీఆర్ ఏఈ కొండారెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, ఐసిఆర్పిలు వీరభద్రుడు, లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

హెూరాహెూరీగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర - బనగానపల్లె : శ్రీరామనవమి పండుగ సందర్భంగా మండల పరిధిలోని పసుపుల గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు సంబరాలను బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న బీసీ రాజారెడ్డికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దారి పొడవున బిసి రాజారెడ్డిపై పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బిసి రాజారెడ్డి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామంలో రైతులు, గ్రామస్తులందరూ కలిసికట్టుగా రైతు సంబరాలు ఏర్పాటు చేయడం ఆనందదాయకం అన్నారు. ఆయా గ్రామాల్లో కూడా రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంగా ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భూషన్న, షేక్షావలి, బాల నాయుడు, శంకేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రామకృష్ణ, టిడిపి కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫ్రెండ్ షిప్ కప్ క్రికెట్ విజేత గురురాజా స్కూల్ జట్టు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల లయన్స్ క్లబ్, గురు రాజా ఇంగ్లీష్ మీడియంస్కూల్ స్టాఫ్ జట్టుకు మధ్య జరిగిన క్రికెట్ పోటీ లలో గురురాజా ఇంగ్లీష్ మీడి యం స్కూల్ జట్టు విజేతగా నిలిచి ఫ్రెండ్ షిప్ కప్ ట్రోఫీ కైవసం చేసుకుంది. జట్టుకు 10 ఓవర్ల చొప్పున జరిగిన మూడు మ్యాచ్లలో గురురాజా జట్టు విజేతగా నిలవడం విశేషం. టోర్నమెంట్ ముగిశాక జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని విజేత గురురాజా జట్టు కెప్టెన్ షావలిరెడ్డికి ఫ్రెండ్షిప్ కప్ ట్రోఫీ, రన్నర్స్గా నిలిచిన లయన్స్ క్లబ్ కెప్టెన్ మనోహరరెడ్డికి రన్నర్స్ కప్ అందించి అభినందించారు. మూడు మ్యాచ్ లలో కలిపి 115 పరుగులు సాధించిన షావలిరెడ్డి బెస్ట్ బ్యాట్స్ మెన్గా, మూడు వికెట్లు సాధించి చక్కటి బౌలింగ్ ప్రదర్శన చేసిన చంద్రమౌళీశ్వరరెడ్డి బెస్ట్ బౌలర్గా జ్ఞాపికలు అందుకున్నారు.

టీడీపీ సభ్యత్వం వల్ల ఎన్నో ప్రయోజనాలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ మరియు భార్గవ్ రామ్ ల ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్చార్జీల ఎంపిక ప్రక్రియను ముమ్మరం చేపట్టామని టిడిపి యువ నాయకుడు గిత్తల రాజు పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వం కలిగి ఆన్లైన్లో ఓటు హక్కు ఉండి పార్టీ కోసం చురుకుగా పనిచేసే ఇద్దరు వ్యక్తులను భూమా ఆదేశాల మేరకు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సభ్యత్వకార్డుల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని టిడిపి నాయకుడు గిత్తల రాజు పేర్కొన్నారు శిరివెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సభ్యత్వం కార్డుల పంపిణీ ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా గిత్తలు రాజు మాట్లాడుతూ టిడిపి ప్రవేశపెట్టిన ప్రమాద బీమా కార్యకర్తలకు వారి కుటుంబాలకు ఒక ధీమా వంటిదని అన్నారు. పార్టీ సభ్యత్వం కార్డులు లబ్ధి పొందడం వల్ల విద్య ఉపాధి అభివృద్ధి సంక్షేమం వంటి ప్రయోజనాలు కల్పించినదని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ల మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపాన అన్న క్యాంటీన్ ఏర్పాటుకు స్థలము రాష్ట్ర రోడ్లు, భవ నాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిన క్రమంలో బనగానపల్లెలో నియోజకవర్గములో అన్న క్యాంటిన్ను త్వరలోనే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ నాగ శ్రీనివాసులు, ఆర్అండ్బి శాఖ డిఈ సునీల్ కుమార్ రెడ్డి, ఆర్అండ్బి ఏఈ, పిఏ లు మురళీమోహన్ రెడ్డి, రామలింగారెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్, అన్న క్యాంటీన్ సిబ్బంది,అధికారులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : నేడు ప్రజల జీవన విధానం అనేక వత్తిలతో కూడుకున్నదని దీనివలన ఎక్కువ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జంతు శాస్త్ర అధ్యాపకుడు కృష్ణ, తెలుగు అధ్యాపకులు విద్యాసాగర్ లు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానవ జీవనం ఆరోగ్యం పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కువగా సమయపాలన పాటించకుండా ఆహారాన్ని తీసుకోవడం, మితిమీరి ఆహారం తీసుకోవడం వలన గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు గురవుతున్నారన్నారు. సమయపాలనకు ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా జీవించాలన్నారు. ప్రతి మనిషి ఆరోగ్యాంగ జీవించడానికి పౌష్టికాహారం పిండి పదార్థాలు, ప్రతిరోజు శారీరక శ్రమకు ఉదయాన్నే నడవడం, పరిగెత్తడం, ఆటలాడడం, మానసిక ప్రశాంతతకు యోగా, ద్యానం చేయటం వంటి అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యంగా జీవించుటకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజశేఖర్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు :పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలంటూ సీఎస్ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఆర్సీఎం చర్చి ఫాదర్ సంజీవరావు ఆధ్వర్యంలో సోమవారం సంఘీభావ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు క్రైస్తవ సోదరులు గ్రామ పురవీదుల గుండా ప్లకార్డులు చేత పట్టుకుని ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయం చేయాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ఐ ఆదోని, ఎమ్మిగనూరు డివిజనల్ ఛైర్మన్ చిన్న బాబు, ఆర్సీఎం చర్చి ఫాదర్ సంజీవరావు, సిఎస్ఐ పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల గత నెల 24 రాత్రి అనుమానాస్పద రీతిలో మృతి చెందారన్నారు. ఆయన మృతిపై తమకు పలు అనుమానాలు ఉన్నాయన్నారు. మృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులపై, పాస్టర్లపై దాడులు ఎక్కువైయ్యాయని విమర్శించారు. అరాచక శక్తుల నుంచి భద్రత, జీవించే హక్కును కల్పించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ గీతా ప్రియదర్శినికి అందజేశారు. మంత్రాలయం నియోజకవర్గంలోని పాస్టర్లు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా క్రీమ్ స్టోన్ కర్నూలు ప్రాంచైజ్ తొలి వార్షికోత్సవం

విశాలాంధ్ర -బళ్లారి చౌరస్తా: స్థానిక వెంకట రమణ కాలనీ పున్నమి గెస్ట్ హౌస్ సమీపంలోని క్రీమ్ స్టోన్ ఐస్ క్రీమ్ కర్నూలు ప్రాంచైజ్ తొలి వార్షికోత్సవాన్ని నిర్వాహకులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. పేరెన్నిక గల క్రీమ్ స్టోన్ ఐస్ క్రీమ్ ప్రాంచైజ్ను కర్నూలు నగర వాసులకు అందుబాటులోకి తెచ్చిన దామోదర్, శ్రీనివాస్లను ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రత్యేకంగా అభినందించారు. క్రీమ్ స్టోన్ ఐస్ క్రీమ్ ప్రాంచైజ్ ద్వారా రుచికరమైన అన్ని రకాల ఐస్ క్రీమ్, జ్యూస్లను అందించడానికి వ్యయ ప్రయాసలను ఓర్చుకొని శాఖను కర్నూలులో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వారి సేవలను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. జ్యూస్, ఐసు క్రీములు ఆర్డర్లపై సప్లై చేసేందుకు వారు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మొదటి వార్షికో త్సవం సందర్భంగా రూ.99లకే ప్రత్యేకంగా తయారు చేసిన ఐస్ క్రీము అందించడం జరుగుతుందని నిర్వాహకులు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్, ఎంపీ నాగరాజులు స్వయంగా ఐస్ క్రీము తయారుచేసి రుచి చూశారు. అనంతరం మంత్రి టీజీ భరత్, పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజులను ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో 8వ వార్డు కార్పొరేటర్ కురువ పరమేష్ పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - తుగ్గలి: మండల కేంద్రమైన తుగ్గలిలో వాల్మీకి సోదరులు తమ కుల దైవం అయిన వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టను ఘనంగా నిర్వహించారు. అనంతరం వాల్మీకి పెద్దలు మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్, హార్మోనిస్టు వెంకటేష్లు మాట్లాడుతూ శ్రారామ చంద్రమూర్తి జీవిత చరిత్ర అయిన రామాయణంను రచించిన వాల్మీకి మహర్షి విగ్రహాన్ని మా గ్రామంలో ప్రతిష్టించడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. వాల్మీకి సోదరులంతా ఇకపై గొడవలకు ముందుండకుండా భక్తి మార్గంలో నడిచేవిదంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం టీడీపీ, వైసీపీ నాయకులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి దర్శించుకున్నారు.

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: స్థానిక జెమ్ కేర్ కామినేని హాస్పిటల్లో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ, జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ ఆర్గనైజషన్ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, గైనకాలజిస్ట్ డాక్టర్ శృతి, గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్, డాక్టర్ రాఘవేంద్ర, న్యూరాలజిస్ట్ డాక్టర్ నిశాంత్ రెడ్డి, డాక్టర్లు జి.రామ మోహన్ రెడ్డి, బాల మురళీకృష్ణ, రవిబాబు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పట్టణంలోని వీఆర్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం మండల వైయస్సార్ పార్టీ నూతన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండల వైయస్సార్ పార్టీ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్నికల మేనిఫెస్టో అంటే భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాంటి పవిత్ర గ్రంథాలుగా చూసిన ఏకైక పార్టీ వైసీపీ అన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి దక్కింది ఆయన అన్నారు.ఎన్నికల ఎప్పుడు జరిగిన కూడా వైయస్సార్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి ఉండాలని కార్యకర్తలకు, నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున రెడ్డి, కానాల చంద్రశేఖర్ రెడ్డి, ఎల్వీ సుధాకర్ రెడ్డి, మధు రెడ్డి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన వర్క్ ఫ్రం హెూం మిస్సింగ్ ఎంప్లాయిస్, సిటిజన్స్ తదితర సర్వేలు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సర్వే ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న సర్వేను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలో ఇంకా 1,27,813 మంది వర్క్ ఫ్రం హెూం సంబంధించి పెండింగ్లో ఉందన్నారు. జిల్లాలో ఇంకా ఎంప్లాయిస్, సిటిజన్స్కు సంబంధించి 2,832 మంది పెండింగ్లో ఉందన్నారు. పెండింగ్లో ఉన్న డేటాను వెంటనే పూర్తి చేసేలా డిఎల్డిఓలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు.

నందికొట్కూరు ఎక్సైజ్ ఎస్సైగా శ్రీనివాసులు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు ఎక్సైజ్ ఎస్సైగా భాష్యం శ్రీనివాసులు సోమవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈయన కర్నూలు జిల్లా పత్తికొండ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా పని చేస్తు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొంది నందికొట్కూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్కు బదిలీపై రావడం జరిగింది. తన జాయినింగ్ రిపోర్ట్ను నందికొట్కూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రామాంజనేయులుకు అందించారు. స్టేషన్ ఎస్ఐ జఫరుల్లా పాల్గొన్నారు.